మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌకుంట్ల చంద్రా రెడ్డి

మంత్రిని కలిసిన నాయకులు

విశాలాంధ్ర-నాగారం : నాగారం, దమ్మయిగూడ మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎంపికైన టీఆర్ఎస్ అభ్యర్థులు కౌకుంట్ల చంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ బండరీ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు మంగళవారం కార్మికశాఖ మంత్రి చామకూర మల్లా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుధాకర్, దయాకర్, శ్రీనివస్, లవణ్య, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-శేరిలింగంపల్లి: డివిజన్ అభివృద్ధికి కృషి నిరంతరం కృసి చేస్తామని కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని దత్తసాయి ఎనక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఆయన స్థానికులతో కలిసి పరిశీలించారు. డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ, ప్రజలకు అవసరమైన మౌళికవసతుల కల్పిస్తామన్నారు. డివిజన్ అభివృద్ధి విషయంలో ఒక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, అంజయ్య, సీతారాం, సత్యనారాయణ, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మానసిక వికాసం కోసమే విహార యాత్రలు

విశాలాంధ్ర-శేరిలింగంపల్లి : బెల్ టౌన్ షిప్, జ్యోతి విద్యాలయ హైస్కూల్ విద్యార్థులను అధ్యాపక బృందం మంగళవారం గండిపేట లోని ఓషియన్ పార్క్‌కు విహార యాత్ర కోసం తీసుకెళ్లారు. కేజీ నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు విహార యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిత్యం నాలుగు గోడల మధ్య తరగతులు నిర్వహించకుండా, అప్పుడ ప్పుడు ఇలా విజ్ఞాన, విహార యాత్రలకు తీసుకెళ్తే వారిలో మానసిక వికాసం పెం పొంది ఏకాగ్రత పెరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి తెలిపారు.

అందుబాటులో హర్ష డెవలపర్స్ గేటెడ్ నిర్మాణాలు

విశాలాంధ్ర-బషీర్‌బాగ్ : హైదరాబాద్‌లో హర్ష డెవలపర్స్ ప్రమోట్ చేస్తున్న గేటెడ్ కమ్యూనిటి టవర్స్‌లో 4వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ప్రారంభమై.. 7200 చదరపు అడుగుల విస్తీర్ణంతో లగ్జరీ అపార్ట్మెంట్స్‌ను అత్యాధునిక టెక్నాలజితో నిర్మిస్తున్నామని హర్ష డెవలపర్స్ డైరెక్టర్ జీవి.ఎస్‌కే రాజు తెలిపారు. ఈ గేటెడ్ కమ్యూనిటి మూడు టవర్లలో ప్రతి ఫ్లోర్‌లో రెండు ఫ్లాట్లు దాదాపు ఇండిపెండెంట్ హౌస్ మాదిరిగా ఉంటాయన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం ఐదు ఎకరాలలో 46000 చదరపు గజాల్లో198 ఫ్లాట్లను నిర్మిస్తున్నామని అన్నారు. నగరంలోని అత్యంత ఖరీదైన ప్రదేశాలలో ఒకటైన జూబీహిల్స్‌లో నాలుగు టవర్లు, ఫిల్మ్ నగర్, బంజారా హిల్స్, మాదాపూర్, రాయదుర్గం, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి అత్యంత రద్దీగల ప్రాంతాలకు అతి సమీపంలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రమోషన్ కార్యక్రమాలు చేపట్టకుండానే, అరవై శాతం వరకు ఫ్లాట్లు అమ్ముడుపోయాయని చెప్పారు. ఇది తమ తొలి రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ అని..గతంతో ఇన్‌ఫ్రా రంగంలో ఉన్నామన్నారు. త్వరలో ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లలో మరో రెండు ప్రాజెక్టులను ప్రారంభించనున్నామని ఆయన వెల్లడించారు.

శ్రీరమణ కాలనీ...మానవీయం..!

విశాలాంధ్ర-చంపాపేట : తమ కాలనీలో ప్రతి రోజు ఉదయాన్నే ఇళ్లలో చెత్తను పోగు చేసే రిక్షావాలా రాజు నాయక్ గత కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. అతడి భార్య, ఇద్దరు పిల్లలకు శ్రీరమణకాలనీ ఫేస్-1 స్వచ్ఛందంగా అతడి కుమార్తె పేరుపై రూ. 56 వేలను ఫిక్స్ డిపాజిట్ చేసి మానవతను చాటుకున్నారు. డిపాజిట్ చేసిన రసీదును మంగళవారం కార్పొరేటర్ రమావత్ పద్మ నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఇలాంటి సేవ కార్యక్రమాలు అభినందనీయమని, బాధిత కుటుంబానికి కాలనీ వాసులే కాకుండా తాము కూడా అండగా ఉంటామని తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ, రాజు నాయక్ తమ కాలనీలో ఎన్నో రోజుల నుంచి పని చేస్తున్నారని, మంచి మనిషి కాగా..అతడి దుర్మరణం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కే.రాజి రెడ్డి, కాలనీ వాసులు సుధాకర్, జవహర్ నాయక్, గాలయ్య, గౌతమ్ కృష్ణ, తిరుమలేష్, మురళి కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

డిపాజిట్ రశీదునందిస్తున్న దృశ్యం

సెల్ టవర్ నిలిపి వేయాలి

: కార్పొరేటర్ సంగీతాగౌడ్

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-చంపాపేట : నాగోల్ డివిజన్ నువ్వులబండలోనిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపి వేయాలని జోనల్ కమిషనర్ సిక్తా పట్నాయక్ (ఐ.ఎ.ఎస్) కు కార్పొరేటర్ చెర్కు సంగీత ప్రశాంత్ గౌడ్ వినతి పత్రం అందజేసారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ 2018లో జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందించగా పనులు నిలిపివేయగా.. మళ్లీ సెల్ టవర్ పనులు ప్రారంభించారని అన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మౌళి, ప్రదాన కార్యదర్శి వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రజలకు కరెంట్ షాక్..

భారీగా పెరగనున్న విద్యుత్ ఛార్జీలు..

విశాలాంధ్ర -హైదరాబాద్ : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాయి. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మేయర్లు, చైర్మన్ల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయింది. ఇక రాష్ట్రంలో తదుపరి ప్రధాన ఘట్టం కరెంటు ఛార్జీల పెంపు. నిజమే.. మూడేళ్లుగా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నష్టాలు మూటగట్టుకుంటున్న నేపథ్యంలో ఇక ఛార్జీల సవరణకు సిద్ధమయ్యాయి. దీనికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరంతో పాటు రాబోయే ఆర్థిక సంవత్సాలకు గానూ ఏఆర్ఆర్ (వార్షిక ఆదాయ అవసరాలు), ఛార్జీల టారిఫ్ ప్రతిపాదనను తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలికి డిస్కంలు సమర్పించనున్నాయి. ఏటా నవంబరు 30న ఏఆర్ఆర్ సమర్పించాల్సి ఉన్న నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల వల్ల ఇప్పటిదాకా పెండింగ్‌లో ఉంచారు. ప్రస్తుతం తెలంగాణలో విద్యుత్ పంపిణీ చేస్తున్న డిస్కంల ఆర్థిక లోటు దాదాపు రూ.11 వేల కోట్ల వరకూ చేరినట్లు అధికారులు చెబుతున్నారు. ఇళ్లకు, పారిశ్రామిక అవసరాలకు సరఫరా చేసే విద్యుత్‌లో యూనిట్‌కు 32 పైసల చొప్పున డిస్కంలు నష్టపోవాల్సి వస్తోంది. అంతేకాక, రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా ఉండేందుకు వివిధ చోట్ల నుంచి కొన్న కరెంటుకు సంబంధించి అప్పులు కూడా 2019 సెప్టెంబరు నాటికి రూ.13,660 కోట్లకు చేరాయి.

విద్యుత్తుకు నానాటికీ డిమాండ్ పెరుగుతుండటంతో బయటి నుంచి కొనుగోళ్లు కూడా పెరిగాయి. డిస్కంలు మాత్రం కరెంట్ కొంటూ ప్రజల డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా చేస్తున్నారు. దాంతో డిస్కంల లోటు ఇంకా పెరుగుతూ వస్తోంది. దీనికి తోడు ప్రభుత్వ సబ్సిడీలు పెరడంతో ఆ రాయితీ డిస్కంలపైనే పడుతోంది. ఆ బకాయిలు రాష్ట్రం సకాలంలో చెల్లించడం లేదు. 2018-19లో రూ.9 వేల కోట్లకు పైగా ఆర్థిక లోటు అంచనా వేస్తూ గతేడాది డిస్కంలు వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్)ను సమర్పించాయి. విద్యుత్ ఛార్జీలు పెంచి ఆ లోటును భర్తీ చేయాల్సి ఉండగా అందుకు ప్రభుత్వం అంగీకరించలేదు. ఆ మొత్తాన్ని విద్యుత్తు సబ్సిడీ రూపంలో చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. రూ.4,980 కోట్లు మాత్రమే చెల్లించింది. ఒక్క ఏడాదే ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా ఆర్థిక వ్యత్యాసం డిస్కం లను కుప్పకూల్చింది. 2019 సెప్టెంబరు నాటికి యూనిట్‌కు 0.32 పైసలకు పైగా నష్టాలు ఉండటం, సబ్సిడీ కూడా పెంచే అవకాశాలు లేకపోవడంతో ఛార్జీల సవరణ తప్పనిసరిగా మారింది.

బేటీ పడావో-బేటీ బచావో..

బేటీపడావో-బేటీబచావో దృశ్యం

విశాలాంధ్ర-చంపాపేట: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు, దివ్యంగుల సంక్షేమ శాఖా హాయత్ నగర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో.... బీఎన్ రెడ్డి డివిజన్ సాహేబునగర్ కల్యాణమండపం లో మంగళవారం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ నిర్వహించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రంగరించిన ముగ్గులపోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, మహిళలు అన్నిరంగాలలో రాణించాలని, ఇటీవల జరుగుతున్న మహిళలపై అత్యాచారాలను తీవ్రంగా ఖండించారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం ,రక్షిద్దాం బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, అనే నినాదం సమాజంలో అందరికీ నినదించాలన్నారు. ఆడపిల్లను వేధిస్తే తక్షణమే 100 కి ఫోన్ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో హయత్ నగర్ ప్రాజెక్టు అధికారి వినీత దేవి, సూపర్ వైజర్లు సావిత్రి, సూర్యకళ, శ్రీదేవి, సువర్ణ, వార్డ్ కమిటీ సభ్యరాలు పద్మ, అంగన్‌వాడీ టీచర్లు రజినీ, గంగ, శ్రీలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

నాకు తెలంగాణాలోనే ఓటు హక్కు

ఎంపీ రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు

విశాలాంధ్ర బ్యూరో - హైదరాబాద్: తాను తెలంగాణ వ్యక్తినని, తనకు ఇక్కడే ఓటు హక్కు ఉందని రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యుడు కేవీపీకి ఇక్కడ ఓటు హక్కు లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు పై ఆయన స్పందించారు. ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి ని మంగళవారం కలిసి క్లారిఫికేషన్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసినట్టు తెలిపారు."నేను తప్పుగా ఓటు వేశాను అని అంటున్నారు. తాను టీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేశానని, లాటరీ లో తనతో పాటు దేవేందర్ గౌడ్ లను ఏపీ కేటాయించారు" అని పేర్కొన్నారు. అదే సమయంలో రమేష్ ,కేవీపీ ఇద్దరు తెలంగాణ కు కేటాయించినట్లు వివరించారు. తాను జీహెచ్ఎంసీ సభ్యుడిగా ఉనందుకే ఓటు వేశానని తెలిపారు

పెద్దల సభ ఉండాలి : .."పెద్దల సభను నేను కోరుకుంటానని, ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు అది పెద్ద ఖర్చు కాదని అభిప్రాయపడ్డారు. ఇక్కడ ఎన్టీఆర్ పెద్దల సభ తీసివేస్తే ఉండాలని పోరాటం చేసానని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరిగి పెద్దల సభ తీసుకు వచ్చానని అన్నారు. మండలి వల్ల రాష్ట్ర ఖజానా కు అనవసర ఖర్చు అనడం నాన్సెన్ అన్నారు. సాధారణంగా రాష్ట్రాలు చేసిన తీర్మానాలను కేంద్రం అమలు చేస్తుందని, అవసరమైతే అమలుకు ఎక్కువ సమయం తీసుకోవచ్చునని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి రద్దుకు వైఎస్ జగన్ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి వంపించడంపై ఆయన ఈ విధంగా విమర్శించారు.

ఆర్థిక సంఘం చైర్మన్‌తో హరీష్ రావు భేటీ

ప్రాజెక్టుల నిధుల కోసం వినతి..

విశాలాంధ్ర -హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను 15వ ఆర్థిక సంఘం చైర్మన్ నందకిశోర్ సింగ్ ప్రశంసించారు. ప్రధానంగా కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టులు చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి హరీష్ రావు.. మంగళవారం 15వ ఆర్థిక సంఘం చైర్మన్ నందకిశోర్ సింగ్‌తో సమావేశమయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథకు నిర్వహణ నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన లేఖను నందకిశోర్ సింగ్‌కు అందజేశారు. ఈ సమావేశంలో మంత్రి హరీష్ రావుతో పాటు, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణరావు ఉన్నారు. అనంతరం మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ పథకాల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని ఆర్థిక సంఘం చైర్మన్‌ను కోరామని చెప్పారు. నీళ్ల కోసమే పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో.. గత ఐదు సంవత్సరాలలో పాలమూరు, సీతారామ ఎత్తిపోతల పథకాలు సహా పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నామని తెలిపారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టుల నిర్వహణకు రూ.42,000 కోట్లు ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖలో పేర్కొన్నారని చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా దేశంలోనే ప్రతి ఇంటికి నీరు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్వహణకు రూ.12 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామన్నారు. కేంద్రం ఇంటి ఇంటికి త్రాగునీరు ఇచ్చేందుకు అన్ని రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నదని, పథకాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నిర్వహణ ఖర్చులు ఇచ్చేలా కేంద్రానికి సూచించాలని కోరామన్నారు. తాము కోరిన రెండు అంశాలపై ఆర్థిక సంఘం చైర్మన్ సానుకూలంగా స్పందించారని మంత్రి హరీష్ రావు తెలిపారు.

మైత్రీనగర్‌లో కలుషిత నీరు పరిశీలన

విశాలాంధ్ర-చంపాపేట: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మైత్రీనగర్‌లో కలుషిత నీటిపై కాలనీ వాసుల ఆరోపణలను కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కరించాలన్నారు.

kotak కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : 27 బికెసి, సి 27, జి-బ్లాక్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబై, మహారాష్ట్ర, పిన్ కోడ్ : 400 051
బ్రాంచ్ ఆఫీస్ : కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, నం.22, ఐఎన్‌జి వైశ్యా హౌస్, ఎం.జి. రోడ్, బెంగళూరు (కర్నాటక) 560 001

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 8 (6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ప్రత్యేకముగా ఈ కింద పట్టికలో వివరాలు ప్రస్తావించబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **బ్యాంకు యొక్క బకాయిలను రాబట్టు కొనేందుకు** సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి** ద్వారా **ఫిబ్రవరి-20, 2017** న స్వాధీనం చేసుకోబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ కు తనఖా/చార్జి చేయబడిన కింద వివరించిన స్థిర ఆస్తి **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు" మరియు "ఏమున్నదో అది" మరియు "అచ్చట ఉన్నది ఏమైనా"** ప్రాతిపదికన ఈ కింద తెలిపిన తేదీన విక్రయించబడును.

ఏదైనా ఉంటే తెలిసిన రుణభారంతో స్థిర ఆస్తి యొక్క వివరాలు :

షెడ్యూల్-ఎ : హైదరాబాద్-500001, రామ్‌కోటి, ఈడెన్ గార్డెన్ రోడ్డు వద్ద ఉన్న ప్రిమిసెస్ నం.3-5-45 ఆధారంగా 9288 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో కలిసి 871.32 చదరపు గజాల కొలత భూమి మొత్తంగా. **హద్దులు :** ఉత్తరం : పొరుగువారి ఇల్లు, దక్షిణం : పొరుగువారి ఇల్లు, తూర్పు : పొరుగువారి ఇల్లు, పడమర : శ్రీమతి ప్రేమలత తోట్ల, శ్రీ వేణుగోపాల్ తోట్ల, శ్రీ రాజేందర్ తోట్ల, శ్రీ రవికుమార్ తోట్ల & శ్రీ నీరజ్‌కుమార్ తోట్ల యొక్క ఆస్తి మరియు ఉమ్మడి ప్యాసేజ్.

షెడ్యూల్-బి : హైదరాబాద్, రామ్‌కోటిలో నం.3-5-45 ఇంటి ఆస్తిలో కవర్ అయ్యే 871.32 చదరపు గజాల కొలత మొత్తం భూ విస్తీర్ణం నుండి 270.3 చదరపు గజాలు (30 చదరపు గజాల ఉమ్మడి ప్యాసేజ్ సహా) కొలత భూమి గల బహిరంగ ప్రదేశం మొత్తంగా. **హద్దులు :** ఉత్తరం : ఉమ్మడి ప్యాసేజ్, దక్షిణం : ఆర్కాడియా అపార్ట్‌మెంట్స్ ఆస్తి, తూర్పు : రుణగ్రహీతల మిగతా భాగం, పడమర : శ్రీమతి ప్రేమలత తోట్ల, శ్రీ వేణుగోపాల్ తోట్ల, శ్రీ రాజేందర్ తోట్ల, శ్రీ రవికుమార్ తోట్ల & శ్రీ నీరజ్‌కుమార్ తోట్ల యొక్క ఆస్తి .

రుణగ్రహీత/లు & హామీదారు/లు పేరు & చిరునామా	1. ఇ-వేలం తేదీ & సమయం 2. ఇఎండి సమర్పణకు చివరి తేదీ 3. ఆస్తి తనిఖీ యొక్క తేదీ & సమయం	1. రిజర్వు ధర 2. ఆస్తి యొక్క ఇఎండి 3. బిడ్ పెంపుదల
శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ హెచ్.నం. 3-5-45 భాగం (తూర్పు భాగం) ఈడెన్ గార్డెన్ రోడ్డు, రామ్‌కోటి, హైదరాబాద్-500001. **మరియు** హెచ్.నం. 8-2-6/6/6/2/1, రోడ్ నం.11, బంజారాహిల్స్, హైదరాబాద్-500012 నందు కూడా. **శ్రీ విమల్ కుమార్ అగర్వాల్** హెచ్.నం. 3-5-45 భాగం (తూర్పు భాగం) ఈడెన్ గార్డెన్ రోడ్డు, రామ్‌కోటి, హైదరాబాద్-500001. **మరియు** హెచ్.నం. 8-2-6/6/6/2/1, రోడ్ నం.11, బంజారాహిల్స్, హైదరాబాద్-500012 నందు కూడా. **శ్రీ కమల్ కుమార్ అగర్వాల్** హెచ్.నం. 3-5-45 భాగం (తూర్పు భాగం) ఈడెన్ గార్డెన్ రోడ్డు, రామ్‌కోటి, హైదరాబాద్-500001. **మరియు** హెచ్.నం. 8-2-6/6/6/2/1, రోడ్ నం.11, బంజారాహిల్స్, హైదరాబాద్-500012 నందు కూడా. **ఎం/ఎస్. కామధేను & కంపెనీ** హెచ్.నం. 15-2-679, మార్కెట్ దగ్గర, కిషన్ గంజ్, హైదరాబాద్-500012 మరియు **ఎం/ఎస్. కామధేను & కంపెనీ** హెచ్.నం. 8-2-6/6/6/2/1 రోడ్ నం.11, బంజారాహిల్స్, హైదరాబాద్-500012 నందు కూడా. **లోన్ ఎకౌంట్ నం. :** 4000హెచ్ఎల్00155036 & 4000హెచ్ఎల్00184031 **బకాయి మొత్తం :** పూర్తి చెల్లింపు వరకు అన్ని వ్యయాలు, చార్జీలు & ఖర్చులతో లోన్ ఒప్పందం ప్రకారం ఒప్పందం రేటు వద్ద వర్తించే వడ్డీ తో 27.01.2020 నాటికి రూ. **7,27,37,858/-** (ఏడు కోట్ల ఇరవై ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	1) ఇ-వేలం తేదీ : మార్చి 04, 2020 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో మ॥ 12:00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు. 2) కెవైసి తో ఇఎండి సమర్పణకు చివరి తేదీ : మార్చి 02 , 2020 సా॥ 5:00 (భారత కాలమానం) గం.ల వరకు 3) తనిఖీ తేదీ : ఫిబ్రవరి 13, 2020 ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 4:00 గం.లు (భారత కాలమానం) మధ్య	రిజర్వు ధర : రూ. 2,00,00,000/- (రెండు కోట్ల రూపాయలు మాత్రమే) ధరావత్తు సొమ్ము డిపాజిట్ : రూ. 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల : రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే) & అటువంటి గుణిజాలలో

ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి)ను హైదరాబాద్‌లో చెల్లుబాటయ్యేలా **"కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్"** పేరిట డిడి రూపంలో లేదా కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : నారీమన్ పాయింట్, ముంబై, బ్రాంచ్ కోడ్ : **0641** ఐఎఫ్ఎస్‌సి కోడ్ : **కెకెబికె0000958** ఎకౌంట్ నం.: **06410157020021** నందు నెఫ్ట్/ఆర్‌టిజిఎస్ ద్వారా డిపాజిట్ చేయవలెను . విక్రయానికి పెట్టిన ఆస్తులకు సంబంధించి ఏదైనా స్పష్టీకరణ/అవసరం కోసం బిడ్డర్లు శ్రీ రాజేందర్ దహియా (**+91 8448264515**), శ్రీ ఆకాష్ సక్సేనా (**+91 8860001910**), శ్రీ కీర్తినాథ్ శంకర్ (**+919742027742**) మరియు శ్రీ రామమోహన్ పిబి (**+91 8886811053**) లను సంప్రదించవచ్చును.

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి కొటక్ మహీంద్రా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ అనగా **WWW.KOTAK.COM** మరియు/లేదా **HTTPS://KOTAKBANK.AUCTIONTIGER.NET** పై ఏర్పాటు చేసిన లింక్ **HTTPS://WWW.KOTAK.COM/EN/BANKAUCTIONS.HTML** ను చదువగలరు.

ప్రదేశము : హైదరాబాద్
తేదీ : 27.01.2020

సం/- అధీకృత అధికారి
కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

కరోనా వైరస్‌పై వదంతులు నమ్మొద్దు..

నేడు ఉన్నత స్థాయి సమావేశం : మంత్రి ఈటల

విశాలాంధ్ర -హైదరాబాద్ : తెలంగాణలో కరోనా వైరస్ ఉన్నట్లు నిర్ధారణ కాలేదని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ అన్ని విషయాలను పర్యవేక్షిస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. కరోనా వైరస్‌పై బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో కరోనా వైరస్ అనుమానిత కేసులు ఉన్నాయని సామాజిక మాధ్యమాల్లో వ్యాపిస్తున్న వదంతులను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రస్తుతం కేంద్రం నుంచి వచ్చిన బృందం హైదరాబాద్‌లోని ప్రభుత్వాసుపత్రులను సందర్శిస్తోందని.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు బుధవారం సమీక్ష అనంతరం వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. హైదరాబాద్‌లో కరోనా వైరస్ అనుమానంతో కేంద్రం నుంచి హైదరాబాద్ వచ్చిన 35 మందితో కూడిన వైద్య నిపుణుల బృందం గాంధీ, ఫీవర్, ఛాతీ ఆస్పత్రులను సందర్శించారు. అనంతరం ఈ బృందం రాష్ట్ర వైద్య అధికారులు, సీఎస్ సోమేశ్ కుమార్‌తో సమావేశమయ్యారు. కరోనా వైరస్ నేపథ్యంలో గాంధీ, ప్రభుత్వ ఫీవర్ ఆస్పత్రుల్లో ఇప్పటికే ఐసోలేటెడ్ వార్డులను ఏర్పాటు చేశారు. చైనా నుంచి వచ్చిన, కరోనా వైరస్ అనుమానిత లక్షణాలతో వచ్చే రోగులకు ఈ ప్రత్యేక ఐసోలేటెడ్ వార్డుల్లో చికిత్స అందిస్తామని ఫీవర్ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మరోవైపు, కరోనా వైరస్‌పై కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. దేశ వ్యాప్తంగా 7 అంతర్జాతీయ విమానాశ్రయాల్లో వైద్య పరీక్షల కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు. విదేశీ ప్రయాణికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనుమానిత లక్షణాలున్న వారిని అక్కడి నుంచి నేరుగా ఆస్పత్రులకు పంపే ఏర్పాట్లు చేశారు. కరోనా వైరస్ బారిన పడి ఇప్పటికే చైనాలో 106 మంది చనిపోయారు. మరో 1,300 కేసులు కొత్తగా నమోదైనట్లు చైనా హెల్త్ కమిషన్ ప్రకటించింది. ఇప్పటి వరకూ 4,515 కరోనా కేసులు గుర్తించినట్లు వెల్లడించింది.

ప్రతిపక్షాలది దిగజారుడు రాజకీయం

విశాలాంధ్ర -హైదరాబాద్ : తెలంగాణ అభివృద్ధికి టీఆర్ఎస్ పార్టీ దిక్సూచి అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ సాధించిన ఫలితాలు భారతదేశంలో ఓ చరిత్ర అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ సాధించిన అఖండ విజయంపై తెలంగాణ భవన్‌లో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీ పాలకవర్గాల్లో సామాజిక న్యాయం పాటించామని, పదవుల కేటాయింపులో అన్ని వర్గాలకు ప్రాముఖ్యత దక్కిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ సర్కార్ ప్రయత్నిస్తోందన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశ పట్టిందని మంత్రి చెప్పారు. కో-ఆప్షన్ ఓటుపై ప్రతిపక్షాల విమర్శలపై స్పందించిన మంత్రి, కో-అప్షన్ సభ్యుల ఓటు విధానం తీసుకొచ్చింది గత ప్రభుత్వాలేనని గుర్తుచేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విపక్షాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. టీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే శక్తి లేక జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు అనైతిక పొత్తుకు తెరలేపాయని విమర్శించారు. ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నించాయని అన్నారు. 70 ఏళ్ల పాలనలో వివిధ పార్టీలు కులవృత్తులను నాశనం చేస్తే, సీఎం కేసీఆర్ ఆ కుల వృత్తులకు తిరిగి పూర్వవైభవం తీసుకొచ్చారని అని తెలిపారు. సీఎం కేసీఆర్ పూలే వారసుడని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

రాక్షస పాలన : సీతక్క

విశాలాంధ్ర బ్యూరో - హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని తమ ఆగడాలను సాగిస్తోందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు జిల్లా పేరును సమ్మక్క సారలమ్మ జిల్లా గా పేరును మార్చాలని డిమాండు చేశారు. గండగి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారక్క జాతర దేశ వ్యాప్తంగా వస్తారని, దేశంలో ప్రముఖులందరికీ స్థానిక ఎమ్మెల్యేగా ఆహ్వానం పంపినట్లు తెలిపారు. సమ్మక్క సారక్క జాతర ను రాష్ట్ర పండుగ కాబట్టి నాలుగు రోజులు సెలవులివ్వాలని సీఎస్‌ను కోరినట్టు తెలిపారు. భక్తుల వసతుల కోసం ఎలాంటి లోపాలు లేకుండా చూస్తున్నామని వివరించారు. కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల కోసం వేలకోట్లు ఖర్చుపెట్టారో మీ అంతరాత్మకు తెలసని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ఎక్స్ అఫీషియో ఓట్ల తో మున్సిపాలిటీలు గెలిచారని, సిరిసిల్లలో రెబల్స్ ను తీసకోబోమని చెప్పి మళ్లీ కేటీఆర్ ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు.

వృత్తి నైపుణ్యమే ఉపాధికి మార్గం : డి. స్వామినాథన్

CERTIFICA… COUR… LEGA… AFTING

విశాలాంధ్ర -హైదరాబాద్ : దేశానికున్న గొప్ప మానవ వనరులైన విద్యార్థి, యువతలోని సృజనాత్మక వృత్తి నైపుణ్యమే ఉపాధికి మార్గం అని కేంద్ర ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు ప్రొఫెసర్ దాక్టర్ డి. స్వామినాథన్ తెలిపారు. హైదరాబాద్ వి.ఎస్.టి వద్దనున్న శ్రీ సంజీవిని జూనియర్ కాలేజీలో డైనమిక్ భారత్ గ్లోబల్ మిషన్ మరియు కో డ్రాఫ్ట్ అకాడమీ అఫ్ లా సంయుక్తంగా న్యాయ విద్యార్థులకు, యువ న్యాయవాదులకు "లీగల్ డ్రాఫ్టింగ్" పై మూడు రోజుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వామినాథన్ మాట్లాడుతూ...యువ న్యాయవాదులు ప్రాక్టికల్ జ్ఞానానికి ప్రాధాన్యం ఇచ్చి, సరైన ప్రణాళిక సిద్ధం చేసుకొని, వ్యాకరణ తప్పిదాలు, అక్షర దోషాలు లేకుండా డ్రాఫ్టింగ్ చేస్తే న్యాయ వ్యవస్థలో విశ్వసనీయత పెరుగుతుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని వృత్తిలో అమలు చేస్తే మెరుగైన ఫలితాలు సాదించవచ్చుని చెప్పారు. న్యాయవాద వృత్తిలో లీగల్ డ్రాఫ్టింగ్ చాల కీలకం అని డ్రాఫ్టింగ్ నైపుణ్యంతోనే వృత్తిలో గొప్పగా రాణిస్తారని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అయన సర్టిఫికెట్లను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కో డ్రాఫ్ట్ అకాడమీ అఫ్ లా ఫౌండర్ చైర్మన్ మహేశ్వరి, డైరెక్టర్ ఎడ్యుకేషన్ కేశవన్, డైనమిక్ భారత్ గ్లోబల్ మిషన్ చైర్మన్ శ్రీకాంత్ బోటి, శ్రీ సంజీవిని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పవన్ కుమార్ పాల్గొన్నారు.